# దుసంఘం

శ్రీ మోతుకూరు వెంకటేశ్వర్లు

అవి మండు వేసంగి రోజులు. ఎంత మండు యెండాకాలమైనా, సాయంకాల మయ్యేసరికి, అట్టే క్రిష్ణానది ఆనకట్టపై కూర్చుంటే, చచ్చిన ప్రాణం లేచి వస్తుంది క్రిష్ణానది చల్లని గాలికి- రాత్రి యెంత ప్రొద్దు పోయినా యింటికి వెళ్దామని తోచదు.

ఆరోజున రామం, నేను- వెళ్లి ఆనకట్టపైన కూర్చున్నాము. అది సంధ్యా సమయం. సూర్యుడు క్రిష్ణానదిలో స్నానము చేయుటకు మెల్లిగా దిగుతున్నాడు. చాలామంది లోకాభిరామాయణము చెప్పుకుంటూ చల్లని గాలి అనుభవిస్తున్నారు. మేము కూడా ఆ గాలి అనుభవిస్తూ సంతోషముతో కూర్చున్నాము.

వుండివుండి రాములు, "సుభద్ర తెలుసునా?" అన్నాడు- ఆ చల్లని మంద మారుతమునకు, భావనా ప్రపంచంలో మునిగి స్వేచ్ఛా విహారమును సలుపుచున్న నేను, 'యెవరురా?' అన్నాను.

ఆ, యెవరుంది 'సుభద్ర' మొన్న,-- మీ పనిమనిషి పాపిలేదు! అది తన సంగతి చెప్పి చనిపోయిందే! అప్పటినుండి నాకు 'సుభద్ర' గుర్తు వస్తుంది అన్నాడు.

"యేం?" అన్నాను నేను.

ఆ, యేముంది అది అంతా ఒక పెద్ద సంగతి- యేమిటంటే?...మా తాతగారి వూరిలో, వీధిబడిలో చదువుకుంటున్నాను. నాతోపాటు సుభద్ర గూడా చదువుకొనేందుకు వస్తూ వుండేది. ఆ యమ్మాయి, మేము ఒక వీధిలోనే కాపురం వున్నాము. సుభద్ర తండ్రి నాగయ్య, నన్ను మిగుల ప్రేమతో చూస్తుండేవాడు.

అతనికి సిరాసి చాలా వుంది- అతనంటే ఆ గ్రామములోకాకుండా ఆ గ్రామానికి చుట్టూ నాలుగు వూళ్లవరకు- మంచి పలుకుబడీ!- గౌరవములు వున్నాయి-

అతని యింటికి యెప్పుడూ చుట్టాలు వస్తూ వుండేవారు. సుబ్బమ్మ. సుభద్ర తల్లి- కొద్దిగా చదువుకుంది కూడాను- యెప్పుడునూ పతికి యెదురు పలికేది కాదు- లేక లేక కలిగిన సుభద్రను వారు అమిత గారాబముతో పెంచుతూ యెవరికయినా మంచి విద్యావంతుడికి యిద్దామని వుద్దేశించారు.

నేను యెప్పుడునూ వాళ్ల యింట్లోనే, సుభద్రతో ఆడుకుంటూ వుండేవాడిని- నన్ను కూడా వారు తమ పుత్రుని వలనే, అమిత గారాబముతో చూస్తుండేవారు. వాళ్ల యింట్లో యేదయినా వండుకుంటే- మాకు తెచ్చి యిచ్చేవారు- అందులో నేనంటే, ముఖ్యం సుబ్బమ్మకు అమితమయిన ప్రేమ.

బడినుండి యింటికి రాగానే, సుబమ్మ యెదురుగా వచ్చి మా యిద్దరిని, లోనికి తీసుకెళ్లేది. తనే అప్పుడప్పుడు. నాకు నీళ్లుపోసి- ముస్తాబు చేస్తూ వుండేది. సుభద్ర నాకంటే రెండు సంవత్సరాలు పెద్ద- పెద్ద అయినా; మేమిద్దము యెప్పుడూ పోట్లాడుకు వాళ్లం కాము. చిన్నప్పుడు ఆ యమ్మాయీ నేను బాగా ఆడుకొనే వాళ్లం- శరీరములు రెండయినా ఆత్మలు ఒకటిగా వుండేవి మాకు. తరువాత నేను చదువుకుంటానికి గుంటూరు వెళ్ళి "స్కూల్ ఫైనల్" చదివి ప్యాసయి మావూరికి వచ్చాను.

నేను కొన్ని సంవత్సరములు గుంటూరులో చదువుకుంటూ వుండుటవలన, ఆ యమ్మాయిని మ-

పోయాను. యేదయినా పనిలో వుంటానంటే మా తాత, "వద్దు వుంటున్నాను. పొద్దున్నే లేచినదిలగా యతు సాయంత్రి వరకు యేమీ తోచేది కాదు ఆ పల్లెటూరిలో!

అవి ఆకులు రాలే రోజులు. ఆరోజున నేను, మా పొలాలు చూద్దామని వాగు వెంబడే నడచిపోవడం మొదలెట్టాను. జనుము చెట్లను కత్తినేత వేస్తూ పనిచేసే కూలివాళ్లను చూసుకుంటూ– ఆ చిన్నవాగు వెంబడివున్న మొక్కలను, తుంగను తిలకిస్తూ– ప్రకృతి శోభకు అచ్చెరు వొంది అలానే నడచిపోతున్నాను.

ఆ పల్లెటూరి పరిసర సౌందర్యాన్ని తిలకిస్తూ, ఆ పొలాల్నుండి వస్తున్న చల్లని గాలి అనుభవిస్తూ రెండుమూడు ఫర్లాంగులు నడిచాను. కను చూపు దూరంలో, వాగు వొడ్డున్నే వున్న వో చెట్టుకొమ్మకు ఒక కొంగుకట్టి, చేత్తో రెండో కొంగును పుచ్చుకొని గాలికి వూపుతూ ఎవరో అమ్మాయి–వయసు షుమారు పదునెనిమిది యేళ్లు వుంటాయి–అక్కడవుంది. యింకా దగ్గఱకువెళ్ళి నిదానంగా చూశాను. ఆ యమ్మాయి రంగు నలుపు! ఎంత నలుపువున్నా,–ఆ యమ్మాయి నలుపులో, నిగనిగ కాంతులు ప్రస్ఫుటమౌతున్నాయి. ఆ యీడున వుండవలసిన, హుషారి,– చలాకి, సంతోషము లేదు. వేషం పేదరికాన్ని తెలియబరుస్తూ వుంది.

ఆ యమ్మాయి కళ్లు లోతుకు లాగుకొనిపోయి– యేదో తీరని దుఃఖం అనుభవిస్తున్నట్లు గోచరమవుతున్నది. ఆ యమ్మాయిని, నేను రెప్ప వాల్పకుండా నాలుగు క్షణాలు చూశాను. ఆ యమ్మాయి గూడా నావంక అలానే చూసింది, సిగ్గుతో నేను తల వంచుకొని, పయికి నడచి వెళ్ళిపోయాను.

నేను వెళ్లడం చూసి "ఏం, మరచిపోయినావా? నేను జ్ఞాపకం లేనూ?" అన్నది దైన్యంగా చిన్న నవ్వు

నవ్వుతూ

నలభై ప

ఆ యమ్మాయిని నేను యెక్కడో చూసినట్లు



గుర్తు వచ్చింది; కాని, పేదరికమును సూచించు ఆమె బట్టలు, నూనె యెరుగని ఆమె తల, యేదో తీరని దుఃఖాన్ని అనుభవిస్తున్న ఆమె కళ్ళు– ఆమె వేషము– నన్ను. అగాధమయిన సముద్రమున బడవైచి– గుర్తు పట్టనీయలేదు. ఆమెను యెక్కడ చూశానా? అన్న ప్రశ్న నా మనసులో దేవులాడి. యెంత ఆలోచించినా– ప్రయత్నించినా లాభం లేకపోయింది– తుదకు ఆమె కంఠములో వున్న మధురమయిన లేత ధ్వనీ,– ఆ బుగ్గలమీది గుంటలూ చూట్టంతోటే– అప్రయత్నంగా నా కంఠములోని వీణ తంతువులు 'సుభద్రా' అన్నవి. చిన్నప్పుడు ఆ యమ్మాయి నన్ను 'రామం' అని ముద్దుగా పిలిచేది. ఆ యమ్మాయి ఒక కొంగుచేత్తో పుచ్చుకొని– గాలికి

ఆమె
ఆమె
యెంత పేదరికంలోవున్నా-ఆమె సౌందర్యము నాకు



మునుపటికంటే పదింతలు అందంగా కనబడ్డది. దానికి తోడు, నాలుగు వైపులనుంచి ఆనందమయమగు మంద మారుతము,-చుట్టూ నిశ్శబ్దము-ప్రశాంతిము మాయిరు వురిచుట్టూ వృక్షములు- పయిగా సంధ్య సూర్యుడు దూరాన్నేవున్న తోగట నరసయ్యగారి 'బంజరభూమి'లోని, చెట్లచాటున దిగుతూ ఆకాశాన్ని అనేకరంగులుగ మారుస్తూవుంటే;—ఆ సమయంలో ఆ యమ్మాయి నిజంగా ప్రకృతికాంతలా,-పైరు దేవత వలె, నాకు కనుబడుతూ వుంది.

నేను శ్రోత్రవానివలె ఆమెను యేమీ పలుక రించలేక పోయాను. తుదకు మెల్లిగ 'యిక్కడవున్నా వేం?' అన్నాను తడబడుతూ కంగారుగా! అంతకన్న నాకు యేమి మాట్లాడాలో తోచలేదు. ఆ యమ్మాయి నేనువేసిన పిచ్చి ప్రశ్నకు చిరునవ్వునవ్వి "యింకెక్క-డుండమంటారు?" అంది విచారంగా!

నేను ధైర్యంతో 'ఏం? అట్లా విచారంగా వున్నావేం? మీ అత్తవారింట్లో సుఖంగాలేదూ?'ని ప్రశ్నించాను.

అందు కా అమ్మాయి పెద్ద నిట్టూర్పువిడచి' అదిఅంతా పెద్దసంగతి. చెప్పకొని యెవరికయినా-దుఃఖం తగ్గించుకుందా మనుకుంటే,-నా అన్న దిక్కు లేదు. వూరుకుండలేక మొన్న మా పొరుగింటావిడకు చెప్పకుంటే-ఆవిడ మా మరదలుకు చెప్పింది, వెంటనే మా మరదలు తనతల్లికి చెప్పి నన్ను చావగొట్టించింది-అని కళ్ళు నీళ్ళు తుడుచుకుంది సుభద్ర.

నాగుండె కరగిపోయినది. ఆమె కష్టసుఖాలు విందామని నామనస్సు వేగిరపడింది. బాల్య స్నేహితు రాలు అలా దుఃఖిస్తుంటే, యేమయినా సహాయం చేద్దామని కోరిక కలిగింది. 'వెంటనే, నాకు ఆ సంగ తంతా చెప్పవూ?' అని అడిగాను.

ఆ యమ్మాయి క్షణంసేపు ఆలోచించి "ఎవర యినా ఇలా మన యిద్దర్నిచూస్తే లేనివన్నీ పుట్టిస్తారు. వెధవ సంఘం! వెధవలోకం! మంచిచెడ్డలను-బాగోగు లను చూడదు. ఆ చెట్టుక్రింద మీరు కూచోండి, నేను దూరంగా వుండి చెపుతాను" అంది.

నా కప్పుడు గుండెలు బిగువుతప్పిన తంతులవలె వోటుగా టువ్వటువ్వమని మ్రోగినయి. అవును ఆమె అన్నట్లు నిజం ఆలోచిస్తే ఆ నిర్మానుష్య ప్రదేశంలో; ఒక అమ్మాయితో ఒక మగవాడు అల్లావుంటం—మాట్లాడడం... యెవరయినా చూస్తే యేమయినా అనుకుంటారు. పైగా వయసులోవున్న యీడుజోడు గల యువతీయువకులు...అల్లా ఒకచోట చేరినంత మాత్రాన, లేనిపోని అపవాదులను తలపయిన కట్టే పాడుసంఘం ఒకటి తయారయింది మనదేశంలో!...

సరేనని, దూరంగా ఒక చెట్టుక్రింద కూర్చు న్నాను. ఆ యమ్మాయి దూరంలో నిలబడి తనసంగతి యిట్లా చెప్పకొంటూవచ్చింది.

"నాలుగేళ్ళ క్రింద మా అమ్మ మశూచకం తగిలి చనిపోయింది. మానాన్న తన దుఃఖం నివారణ అయ్యేటందులకు మద్యపానంచేయ మొదలిడినాడు.

ఒక సంవత్సరములో వున్నదంతా ఖర్చు అయిపోయింది. మేము బీదవాళ్ళమయ్యాము. మా బంధువులు మమ్ములను సరిగ్గా భోజనములకుగూడా పిలచేవారు కారు. మా నాయనకు నన్ను పోషించడము చాలా కష్టమయింది. దానికితోడు, అప్పటికే నేను పెద్దమనిషి నయినందువల్ల-నన్నెవరికైనా యిచ్చి వివాహంచేసి, తన బరువు తగ్గించుకుందామని చాలా ప్రయత్నం చేశాడు. కానీ, లాభం లేకపోయింది.

"నేను ఒకరోజున మా నాన్నతో,! 'యేదయినా పనిలోనికి వెళ్తా' నంటే! "వద్దుతల్లీ మన కులంవాళ్ళు చూస్తే...మరీ మనము కులములోనుండి త్రోసివేస్తారు. నా ఓపిక వున్నంతవరకు నువ్వు బైటకు రావద్దు" అనేవాడు. కాని-అప్పుడపుడు వస్తుండటం తప్పలా! నేను తిరిగి మానాన్నను ఒప్పించి కోతలకు, నాట్లకు, ఫ్యాక్టరిలో, వేరుశనగపప్పు బాగుచేయుటకు వెళ్తుండేదానిని.

"అప్పటికి అయిదురోజుల్నుండి మా వూరుకు దగ్గరగావున్న ఫ్యాక్టరిలో ఆ యమ్మాయి పనిచేస్తూ వుంది. తిరిగి సాయంత్రము యింటికి వచ్చేటప్పుడు-అందరూ వెళ్ళిపోయిన తరువాత ఆ షావుకారు చిరునవ్వు నవ్వుతూ! సాభిప్రాయంగా ఆమాట యీమాట మాట్లాడేవాడు. ఆ యమ్మాయి కూలి యివ్వమంటే అంతా ఒక్కసారే యిస్తాను ప్రతీరోజు పనికిరమ్మనేవాడు. ఆఖరురోజున, పదిరూపాయల నోటు ఆ యమ్మాయి చేతిలోపెట్టాడు..."

* * *

కొంచెంసేపాగి 'చూశావా? ఆ యమ్మాయిని యెట్లా మచ్చిక పరచుకుందా మనుకున్నాడో-ఆ షావుకారు తన డబ్బువల్ల?' అనిరామం నన్ను ప్రశ్నించాడు.

అవును! డబ్బువుంటే చాలు-యెంతెంత పనులైనా అవలీలగా జరిగిపోతాయిలే అన్నాను నేను.

అందుకనే యీ పాడులోకంలో, రెండురకాల మనుష్యులు వున్నారు. ఒకడు ధనవంతుడు. మరియొకడు బీదవాడు. ధనవంతుడు తనడబ్బుతో యితర చింతనలేకుండా ఆ పాపపు ధనముతో! నా పాపము యింత అన్నట్లుగ ఆకాశమున కంటే ఉన్నత ప్రసాదములుకట్టి--దివ్యమయినటువంటి తూగుటుయ్యాలల్లో వూగుతూ

ముతో,

లేకుండా హాయిగా వుంటాడు. తన భవనాలుదాటల, అవతల పరిస్థితు లెల్లా వున్నాయో, కాలమెట్లా గడుస్తుందో, పరికించడు తనతోడి మానవులయిన, ఇతరులను ఎవళ్ళయినప్పటికి, తనకున్న ధనం అనేమదంవల్ల యితరులయిన తన సోదర మానవులను క్రిమికీటకముల కన్న హీనముగా చూస్తూ వుంటాడు. తన ధనంవల్ల యే కోర్కెలు బడితే ఆకోర్కెలు, హీనంగా చెల్లుబడవుతవని తలుస్తాడు. ఆ పాపపు ధనంతో, తనశక్తికిమించిన పనులనుగూడా నెరవేర్చుకుంటాడు. మరొకడు దరిద్రుడు! దిక్కూ మొక్కూలేక, ఒక్కపూటకైన తిండికిలేక, నికృష్ణ జీవనం గడుపుతూ-ఎండకుఎండి-వానకుతడిసిపోయే, మోడువలె వుండి-ఆ పూటకు గంజి యెలానా భగవంతుడా అని విచారిస్తూ అశ్రువులను కారుస్తూ కట్టుకోవడానికి బట్టలేక, కుడువబోతే, కూడులేక, మలమల మాడిపోతూ-లోతునకు లాగుకొనిపోయిన పొట్టతో, ధనవంతుని కఠినమైనటువంటి-పాషాణమైన హృదయాన్ని కరిగించ లేకుండా వున్నాడు. ఆ ధనవంతుడు యీ నిరుపేదకోసం-ఒక్క త్రుటియైనా-నిట్టూర్పుగాని, జాలిగాని విడుస్తాడా? చూపిస్తాడా??

దీనాతి దీనాములయిన ఆతని నిరుపేదచూపులు, లోతునకు లాగుకొని పోయిన ఆ ఉదరము, ధనవంతుడియొక్క కరకురాతివంటి హృదయాన్ని కరుగించ గలుగతవా?

పైగా! తను వాళ్ళయొక్క కష్టమువల్లనే, వాళ్ళ శ్రమవల్లనే, యింతటి వున్నత స్థితిలోవున్నానని- తలవనైన తలుస్తాడా? యింతెందుకు ఆ దరిద్రునియొక్క రక్త మాంసాదులనుపిండి,- తను సంపాదించిన డబ్బుతోనే, తిరిగి దరిద్రుణ్ని అణగద్రొక్కి వేస్తున్నాడే ఆ డబ్బుగల పెద్ద మనిషి!-ఆషావుకారు! !

భగవంతుడి దృష్టిలోనే యిలావుంది- యిహ యీ దీనరక్షకుడని, శరణాగత త్రాణుడని, మొదలగు లేనిపోని బిరుదలను పెట్టుకొనియున్న యీ భగవంతుడెవడు?- మూడు పూటలునూ- నైవేద్యమని వంక బెట్టుకొని, సుష్టుగాతిని- త్రేవుచున్న అర్చకుడా?......

కెందుకు-తదు

"అప్పుడా అమ్మాయి, గట్టిగా గోలచేస్తూ సహాయంకోసం అరచింది. వెంటనే, ఫ్యాక్టరిలో పని చేస్తున్న ఆ కూలి మనుష్యులు! దారిని పోయేవారు వచ్చారు. ఆ యమ్మాయి జరిగిన సంగతంతా చెప్పింది ఆ షావుకారు మెల్లగా జారుకున్నాడు. ఆ పైకం తీసుకొని- యింటికివచ్చి మరుసటి రోజునుండి,- పనిలోనికి వెళ్ళడం మానివేసింది. యిట్లా కొన్ని రోజులు గడిచినై.

"మరల మామూలయింది పస్తులుండటంయెక్కడ పనిచేద్దామన్నా ఆ యమ్మాయికి భయం-దానికి తోడు యింకా వివాహం కాలేదామె! చిన్నపిల్ల-తిరిగి తిండి గడవడమునకు కష్టమయింది. యెంత కష్టమయినా- ఆ యమ్మాయి తండ్రికి, వివాహం చేద్దామన్న కోరిక బలమైంది. చివరకు విసుగుతో, ఎవరు దొరికితే వాడికియిచ్చి తన ఋణం తీర్చుకుందా మనుకున్నాడు.

మావూరు ప్రక్కనే ఒకవూళ్ళో ఒహాయన వున్నాడు. ఆయనకు చాలా డబ్బుంది; కానిలోభి. ఒక దమ్మిడయినా ఖర్చుపెట్టడు. ఆ ఆస్తిఅంతా వాళ్ళ పెద్దలు సంపాదించింది. ఆయనకు ఒక పిచ్చి కొడుకున్నాడు. ఆ కుర్రాడికి పిచ్చి-గుణాలు, వున్నాయి. తన కొడుకెటువంటి వాడయితేనేం? ఆ వచ్చేదేదాని అదృష్టముండి సుఖపడుతుంది. లేకపోతే అదే చస్తుందని... తనకు డబ్బు వుందని, పెళ్ళి చేద్దామని అతని తలంపు!

యీ సంగతి నలుగురుకూ తెలిసింది. ఎవరూ పిల్లనివ్వమన్నారు. చివరకు మా నాయనకు కబురంపాడు......" అని యెండ కాలములోని వానవలె రెండు కన్నీటి చుక్కలు ఆమె నయనములనుండి జారినయి.........

నే నట్లా కూచొని వింటుంటే; నా గుండెలు నిమిషానికి వందమాట్లు కొట్టుకుంటున్నట్టు తోచింది.

"యింకేం, బరువు దింపుదా మనుకుంటున్న మా నాన్నసరేనన్నాడు. గుఱ్ఱం గుడ్డిదయినా, దాణా తప్పదట...అల్లానే, పిల్లవాడు యెంత పిచ్చివాడయినా?... కట్నంతప్పలా. అందుకె మానాన్న మా మామగారికి రెండువందల రూపాయలకు ప్రాంసరనోటు వ్రాశియిచ్చి...నాకు పుస్తెకట్టించాడు. అతడు పిచ్చివాడని నాకు తెలిసింది. నాకు ఆ యబ్బాయి వద్దనియేడ్చి గోలచేశాను. మానాన్న చావగొట్టాడు. పెళ్ళికివచ్చిన వాళ్ళంతా,! 'తప్పమ్మా! అల్లా అనకూడదు. పిచ్చివాడయితేనేం, భర్త భగవంతుడితో సమానం'అని ఓదార్చారు. ఆఖరుకు నాకర్మం అని వూరుకున్నాను. యేం చెయ్యను మరి!

"ఆ రాత్రే నన్ను బలవంతముగా గదిలోనికి నెట్టారు. ఆపిచ్చిరూపు,-పిచ్చి చూపులుచూస్తే—పై ప్రాణాలు పైనపోయి నాకు-నూతిలోబడి చచ్చిపోదామనుకున్నాను. కానీ,-చిన్నప్పుడు- మన పల్లెటూరి బడిలో నేర్పిన 'సుమతీశతకం'లోని పద్యాలు నన్ను అరికట్టాయి. భర్త యెంత దుర్మార్గుడయినా, యెంత పిచ్చివాడయినా, స్వాతంత్ర్యం లేకుండా ఆడది, అతని ఆదుపు ఆజ్ఞలకు లోబడి వుండాలని కట్టుదిట్టం చేసుకున్న యీ వెధవ సంఘంయొక్క-కట్టుబొట్లకు లోనై ...అతనికి వశపడ్డాను.

"నాపెళ్ళి అయిన మూడు నెల్లకు మానాన్న చనిపోయాడు. మామామ నన్ను పదేపదే రెండువందల రూపాయలు తీసుకరమ్మంటూ వుండేవాడు...పుట్టింటి వద్ద యేముందని తీసుకరాగలను? యింట్లోనివారందరూ నన్ను అనేకవిధములుగ తిడ్తూ వుండేవారు. తలిదండ్రులు లేనిదానిను యేమిచేయగలను? అట్లానే ఓర్పుతో కాళము వెళ్ళదీస్తూ తిట్లూ, దెబ్బలు తింటూ వుండేదానిని...ఆ బాధలకు ఒకొక్కప్పుడు,యెక్కడికయినా వెళితేబావుంటుందని ఆలోచించే దానిని.కానీ, ...ఆమ్మో! పెనుభూతంవలె వెంబడిస్తున్న యీపాడు సంఘం...నలువురిలో నన్ను అవమానముల పాలు చేస్తుందని, లేనిపోనివి కల్పిస్తుందని...ఝుడిసి వూరుకున్నాను.

"యెప్పుడయినా, భర్తకి చెప్పుకుంటే! అ... గూడా, యేమీ చెప్పలేకవూరుకునే వుండే... వేరేకాపురం మేమిద్దరము వుందా మనుకుంటే యేపనీ చేతకాదు-సంపాదించి తేవడానికి,

"ఒకనాడు నేను, మాసికలువు... పోతే-జీవంలేని ఆకోకనే కట్టుకో... చీరలు లేవండి అని చెప్పాను. అ...

పిచ్చి మొగానికి కోకలుగూడానా? ముందు నా రెండు వందల రూపాయలు తీసుకరా; అంతవరకు నీకోకలు విషయమైనా వద్ద మెత్తవద్దుపో!" అని కసిరాడు.

"మాఅత్త వోరోజున, నేను యిల్లు అలుకుతుంటుంటే!-యెక్కడో కొద్దిగ పొడవుందనీ-సరిగ్గా అలుకలేదనీ!-నీ మొఖానవేసే రుద్దుకోమనీ ఆ అలుకుగుడ్డ-యచ్రమన్నులో ముంచి-మొఖాన రాసింది.

"నాభర్త, నేను ఒకరోజున బొట్టుపెట్టుకోవడం ఆలస్యమయితే,నానా తిట్లూ తిట్టి-'బొట్టులేని మొఖానికి నల్లపూసలు యెందు"కని తెంపారు.

"యిట్లా నేను నానా కష్టాలుపడుతూ వాళ్ళవల్ల దెబ్బలుతింటూ మురిగిపోతూ వున్నాను-మామామగారికి, నాయందు, పీసమెత్తు అయిన నూదయలేక, రెండు వందలు... రెండువందలు...అని ప్రతిరోజూ సణుగుతూ వుండేవారు.

వారికి అంత ఆస్తివున్నా!......మా నాన్న వ్రాసిన తాకట్టు పత్రముయొక్క రెండువందల రూపాయలే కావలసి వచ్చినవి...పాపపు ధనానికి యెంత వున్నా! సంతోష మనునది లేదుగదా!

అంత ఆసి పలుకుబడి- గౌరవము- గల మా మామగారు- నన్ను కూలికి పంపించడము కూడాకద్దు. యెన్నని, యెంతని ..చెప్పగలను. నా బ్రతుకు యిట్లా హేయమై పోయినదా కుటుంబములో!" అని, మిగుల దుంఖముతో కళ్ళనుండి నీళ్ళు జలపాతమువలె కారుస్తూ ఆ చీరను తీసుకొని......నన్ను మరచిపోవద్దు- నా వంటివారు అనాధలు యెంతమందివున్నారో యీ పాడు లోకంలో" వెళ్తున్నాను అని వెళ్ళిపోయినది.

నేను'వుండు సుభద్రా, మాట, మాట' అనిగొంత్తి పిలిచాను. కాని లాభంలేక పోయింది. అప్పటికే …ర్యుడు తన యాత్రను ముగించి యింటికి చేరుకు…డు. చీకటి నలుదిశలా అలుము కుంటూవుంది.

…రిగి యింటికివచ్చి, ఆ సంగతులన్నీ ఆలోచించు… సుభద్రయొక్క కష్టాలకు చింతిస్తూ, చిన్న… జరిగిన సంగతులను గుర్తుకు తెచ్చుకొని …యాను.

…రోజు వుదయమే,—మా యింటి …గుంపులు గుంపులుగా- పరుగెత్తుతున్నారు.

…టది?" యని

"—… యుంది, రామయ్యా కోడలు-'సుభద్ర లేదూ! ఆ యమ్మాయి రాత్రి...వూరిమధ్యవున్న పెద్ద బావిలోపడి చనిపోయింది. చూడ్డానికి వెళ్తున్నాము!" అన్నాడా పురుషుడు.

నా గుండెలు నిలువునా కంపించి పోయినయి. కాళ్ళు తడబడినయి. యేమీ పాలుపోలేదు. తొందరగ ముఖము కడుగుకొని, వారింటికి వెళ్ళాను. నేను వెళ్లు నప్పటికి-ఆ యమ్మాయి శవము, నూతిలోనుండి తీశారు. పంచలో పరుండబెట్టి,- అత్త- మరదలు- లేనిపోని ప్రేమతో యేడుస్తున్నారు. యీ ప్రేమే; ఆమె బ్రతికి వున్నప్పుడు చూపితే!......ఆమెకు యింతగతి రా నవసరంలేదు గదా! జనం గుంపులు గుంపులుగా గుమిగూడి యీ దృశ్యాన్ని తిలకిస్తూవున్నారు. యీ సంగతి వూరిలో నలుగురికి తెలిసి- అట్టుడికినట్లు వుడికిపోతున్నారు తమకేమి వస్తుందో! యని.

నాకు వళ్ళు మండిపోయింది. యేం చేస్తాను... బాల్యస్నేహితురాలు గనుక చూసి...దుఃఖించ వలసిందే!- యింకొకగంట రెండుగంటలుంటే- ఆమె భౌతిక శరీరము... అనంతమయిన యీ విశాల ప్రపంచమునుండి- భూమియొక్క గర్భములో పూడ్చబడి-లీనమయి పోతుందిగదా!- చూసకుంటానికి, ఆమె రూపము యింక యెక్కడ వెతకినా దొరకదు కదా?- యెంత భయంకరముగా వున్న వీ సంగతులు-అయ్యో! యెంత సహనవతి-యెంత నిర్మలవతి అని దుఃఖిస్తూ నేనొకచోట నిలుచుచున్నాను.

యింతలో యిద్దరు యినస్పెక్టరులు-నలుగురు జవాన్లు అడావిడిగా వచ్చారు కారుమీద. వార్ని చూచి జనము ప్రక్క-ప్రక్కల తప్పుకొన్నారు. వారి వెంబడి నేనుగూడా వెళ్ళానా చోటికి మరల యధారీతిగ జనం గుంపు మూగింది. వీరినిజూచి-లోభి-పాసాండు డయిన —రామయ్యా "లోపలకురండి ఒక పర్యాయము మాట"అని పిలచాడు.

యిటువంటి పిలుపులకు అలవాటుపడిన వాని వలె ఒక యినస్పెక్టరు, లోనికివెళ్ళి-కొంత సేపటికి బైటకువచ్చి,-కాలుజారి నూతిలో పడినదని వ్రాసు

ం అనుజ్ఞ

యుచ్చు

నాకుచాలా ఆశ్చర్యమయింది "న్యాయమును పరిపాలించుటకు వచ్చిన ప్రభువులు-యిట్లా చేశారేమిటా?"యని అతని వంక చూస్తే-ఆ కాకిష్టుయొక్క జేబు యెందువల్లనో యెత్తుగా వుబికివున్నట్టు కనుబడ్డది!

ఆమె బ్రతికివున్నప్పుడు రెండువందలు! రెండు వందలు!! అని సణుగుతుండిన రామయ్య—వీళ్ళకి యింత పైకం,-యెట్లా యిచ్చాడా ప్రాణములతో! అని తలచి-యీ పాడుసంఘానికి-డబ్బునకు-యెంత మైత్రిత్వముందో, అని ఆశ్చర్యపోతూ పాడుసంఘం! పాడు లోకం! అనుకుంటూ యింటికి వచ్చాను.

యింటికి రావడంతోనే, మా తాత భార్య విశాల 'యేం? రామం-నీకళ్ళు అంత యెర్రగా వున్నాయి?" అని అడిగింది.

లేదు. చదువుకుంటున్నాను
గొంతుతో చెప్పాను ముఖము ప్ర

యెంత ప్రక్కకు త్రిప్పుకున్నా! కళ్ళనుండి రెండు నీటిచుక్కలు జారినయి. "నిద్రలేదు గాబోలు-కళ్ళుమండి నీళ్లు వస్తున్నాయి పడుకో!" అని అన్నది విశాల.

సరేనని ప్రొక్కవిప్పి-ఆ యమ్మాయి యొక్క దురదృష్టానికి-అర్థాయువునకు-అకస్మాతు చావునకు-ముఖ్యం, యీవింత పాపలోకం!-భయంకర మయిన పాపు సంఘం-వలననే గదా!.....అని దుఃఖించాను.

యిప్పటికిని ఆయమ్మాయిని గురించి-ఆనాటి మా సమాగమమును గురించి-ఆ రోజులను తలపోసుకుంటే మనస్సు నీరయిపోతుంది.


# G. W. M REYNOLDS

## BOLD TYPE EDITIONS.

Mysteries of the Court of London — 17 vols. — Rs. 17-0-0

| | | Rs. | As. |
|---|---|---|---|
| Joseph Wilmot | 8 vols | 5 | 0 |
| Ellen Percy | 8 ,, | 5 | 0 |
| Mary Prcde | 8 ,, | 5 | 0 |
| Rye House Plot | 4 ,, | 3 | 0 |
| Young Duchess | 4 ,, | 3 | 0 |
| Rosa Lambert | 4 ,, | 3 | 0 |
| Margaret | 4 ,, | 3 | 0 |
| Loves of the Harem | 4 ,, | 3 | 0 |
| Massacre of Glencoe | 4 ,, | 3 | 0 |
| Virgin's Kiss | 4 ,, | 3 | 0 |
| Cannonbury House | 3 ,, | 2 | 4 |
| Mysteries of Old London | 3 ,, | 2 | 4 |
| Pope Joan | 3 ,, | 1 | 12 |

| | | Rs. | As. |
|---|---|---|---|
| Necromancer | 3 vols. | 2 | 4 |
| Soldier's Wife | 2 ,, | 1 | 8 |
| May Middleton | 2 ,, | 1 | 8 |
| Faust | 2 ,, | 1 | 8 |
| Leila | 2 ,, | 1 | 8 |
| Robert Macaire | 2 ,, | 1 | 4 |
| Mary Stuart | 2 ,, | 1 | 4 |
| Seamstress | | 1 | 0 |
| Alfred | | 1 | |
| Grace Darling | | 1 | |
| Young Fisherman | | | |
| Stories Told by a Eendarme | | | |
| Mysteries of Paris by Eugene Sue | | | |

ANANDA BODHINI OFFICE, P. B. NO. 167, MADRAS.